بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 09.12.2016 (Telugu)**

# పాకిస్థానీ మౌల్వీ అయినను లేదా ఏ ధార్మిక నాయకుడైనను లేదా ప్రాపంచిక శక్తులైనను అల్లాహ్ తఆలా దృష్టిలో వారి స్థాయి శూన్యమే. అహ్మదియ్యత్ ప్రగతికి వీరెన్నడు అడ్డంకిగా మారలేరు.

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 09.12.2016 తేదీన - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఎవరి కనులపై ముగుసు పడియున్నదో, మేము నమ్మమని నిర్ణయించుకున్న వారికి అల్లాహ్ తఆలా సహాయములు కనిపించవు, సంకేతములు కనిపించవు. ప్రవక్తలను నిరాకరించు వారి పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేమనగా సంకేతములను చూచి కూడ మాకు సంకేతములు చూపమని అందురు. వారు హద్దులు దాటిపోయినందున అల్లాహ్ తఆలా వారి హృదయములను మూసివేయును. కనుక వారు సత్యమును పొందనే పొందరు. కొన్ని సార్లు ప్రవక్తకు సహకారమందించుచు అల్లాహ్ తఆలా వారిని గుణపాఠ సంకేతముగా చేయును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వ్యతిరేకులు కూడ ఇలా యుండిరి. చూచినా కూడ తమ మొండితనము వలన వారికి ఎలాంటి సంకేతము కనిపించేది కాదు. ఉదా॥ చంద్ర, సూర్య గ్రహణ సంకేతము. ఈ సంకేతము పూర్తి కానంత వరకు మౌల్వీలు రోధించుచు ఈ హదీసును చదివేవారు. కాని ఈ సంకేతము ఒక్క సారి కాక రెండు సార్లు పూర్తి అయినప్పుడు ఒక సారి ఈ భారత దేశములో రెండవ సారి అమెరికాలో ఈ సంకేతమును కోరిన వారే నిరాకరించిరి. ఈ సంకేతము పూర్తి అయినప్పుడు గులాం ముర్తజా పేరు గల ఒక మౌల్వీ చంద్ర సూర్య గ్రహణ సందర్భమున తన తొడలపై చేతులు కొట్టుచు ఎంతో బాధ, దుఃఖము బహిర్గతము చేయుచు ఇప్పుడు ప్రపంచము మార్గభ్రష్టమైనదని అనెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలాను మించి అతడు ప్రపంచము పట్ల ఎక్కువ శ్రేయోభిలాషియా? గమనించుము. ఇదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహాయములో మహమ్మారి సంకేతము కూడ యుండెను. కాలువలు తీయబడు సంకేతము కూడ యుండెను. పవిత్ర ఖుర్‌ఆన్ భవిష్యవాణి యున్నది. నూతన జనావాసముల సంకేతము కూడ యుండెను. పర్వతములు పగులగొట్టు సంకేతము కూడ యుండెను. పుస్తకములు, వార్తల ప్రచురణ సంకేతములు కూడ యుండెను. క్రొత్త క్రొత్త వాహనములు యున్నవి. వారు ప్రస్తావించినవి అనేక సంకేతములు గలవు. వాటి వార్త పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ప్రజలు అల్లాహ్ తఆలా సంకేతములు, సహాయములను చూచే బదులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై చిన్న చిన్న హాస్యాస్పద విమర్శలు చేస్తారు. వారి తలపాగ వంకర యున్నది వీరెలా వాగ్దత్త మసీహ్ కాగలరని కొందరన్నారు. వారు మహిమ తరువాత మహిమ చూపిరి. అయినను వీరు **ఖాఫ్** సరిగ్గా చదవలేరు వీరెలా వాగ్దత్త మసీహ్ కాగలరని కొందరన్నారు. సంకేతము తరువాత సంకేతము చూపినను వీరు భార్య కొరకు ఆభరణము చేయించినారు, వీరు బాదామ్ రోఘన్ వాడుతారు. వీరినెలా మేము నమ్మగలము. అనేక మంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి సంకేతము చూపమని అనేవారు. గత సంకేతములతో మీరే లబ్ది పొందినారు, గత వేలాది సంకేతముల నుండి మీరు ఎలాంటి లబ్ది పొందనప్పుడు మరో దానితో ఎలా లబ్ది పొందగలరని వారనేవారు.

ఒక మహా గొప్ప సంకేతము. అది ప్రతి రోజు పూర్తి అగుచుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నాకొక దుఆ సువార్తవాణి ద్వారా నేర్పించెను. رب لا تزرنی فردًا و انت خیر الوارثین అనగా నన్ను ఒంటరిగా వదలకుము. ఒక సమూహమును సిద్ధము చేయుము. మరో చోట ఇట్లనిరి. یأتیک من کل فج عمیق అనగా

అతిథులకు అనివార్యముగా అవసరమున్న వస్తు సామాగ్రిని నలు వైపుల నుండి అల్లాహ్ తఆలా స్వయముగా సమకూర్చును. يأتون من كل فج عميق వారు అన్ని మార్గముల నుండి నీ వద్దకు వచ్చెదరు.

ఈ భవిష్యవాణి నేటి వరకు ఎంతో వైభవముగా పూర్తి అగుచున్నట్లు మనము చూస్తున్నాము. వారి జమాఅత్ ప్రతి రోజు పెరుగుట, ధన త్యాగములో ప్రజలు ముందడుగు వేయుట వారి సత్యమునకు ఒక అద్భుమతమైన నిదర్శనము. ఇదొక సంకేతము కాని చూచే కనులు యున్నవారికే కనిపించును. అంధులకు కనిపించదు.

అహ్మదియ్యత్ విజయము, జమాఅత్ అభివృద్ధి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలు దైవవాణీలను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ప్రస్తావించినారు. వాటిలోని కొన్నిటిని నేనిప్పుడు ప్రవేశపెట్టుచున్నాను. వారిట్లనిరి. ప్రవక్తల పక్షములు త్యాగములు చేసినట్లే అహ్మదియ్య జమాఅత్ కూడ త్యాగములు చేయవలసివచ్చునని అల్లాహ్ తఆలా వరుసగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు తెలిపెను. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యస్వప్నములో ఇట్లు చూచిరి. నేను నిజాముద్దీన్ గృహములో ప్రవేశించినాను. నిజాముద్దీన్ అనగా ధర్మ వ్యవస్థ. ఈ సత్య స్వప్న అర్థమేమనగా అహ్మదియ్య జమాఅత్ ఒక రోజు ధర్మ వ్యవస్థగా మారును. ప్రపంచములోని ఇతర వ్యవస్థలపై విజయము పొందును. ఇన్ షా అల్లాహ్. కాని ఈ విజయము ఎలా అగును. దీని గురించి సత్య స్వప్నములో వారిట్లనిరి. మనము ఈ గృహములో కొంచెం హసనీ పద్ధతిలో ప్రవేశించుతాము. మరి కొంచెం హుసేనీ పద్ధతిలో ప్రవేశించతాము. హజ్రత్ హసన్ రజియల్లాహు తఆలా అన్‌హు సంధితో విజయము సాధించినారని, హజ్రత్ హుసేన్ రజియల్లాహు అన్‌హు ప్రాణాలర్పించి విజయము సాధించినారను విషయము అందరికి తెలుసు.

నిజాముద్దీన్ స్థాయికి జమాఅత్ చేరును కాని కొంచెం సంధి, అనురాగము, ఆప్యాయత, మరి కొంచెం ప్రాణాలర్పించి, త్యాగముల ద్వారా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తెలుపబడెను. సంధి, అనురాగము, ఆప్యాయతతో మాత్రమే జమాఅత్ అభివృద్ధి చెందునని మనలోని ఎవరైనా భావించినచో పొరపాటగును. త్యాగములు, ప్రాణాలర్పించనిదే ఈ జమాఅత్ అభివృద్ధి చెందునని ఎవరైనా భావించినా పొరపాటగును. ఒకసారి సంధి, శాంతి వైపు పోవలసి యుండును. మరొక్కసారి హుసేనీ పద్ధతిని అవలంభించవలసి యుండును. దీని అర్థమేమనగా మనము శత్రువు ముందట మరణించవలసి వచ్చినను అతని మాట వినకూడదు. ఈ రెండు విషయముల ఉదాహరణ నేడు జమాఅత్ సభ్యులు చూపుచున్నారు. తన వెంట ఒక్కరు కూడ లేని కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నీ జమాఅత్ ఎంత ప్రగతి చెందుననగా నేడు ఆదివాసీలు యుంటున్న విధముగా ప్రపంచములోని ఇతర జాతులు మారిపోవునునని అల్లాహ్ ఆలా నాకు తెలిపెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనము రోజు అల్లాహ్ తఆలా సహాయముల క్రొత్త క్రొత్త దృశ్యములను చూచుచున్నాము. ఇతర ప్రజలు, ఇతర జాతులు పూర్తిగా సాధారణ స్థాయికి దిగజారిపోయిన ఆ దృశ్యములను కూడ మనము చూచెదము. ఇన్ షా అల్లాహ్. కాని మనలో, మన సంతానములో కూడ ధార్మిక స్ఫూర్తి నింపుకోవలసిన అవసరము మనకు గలదు. తద్వారా అల్లాహ్ తఆలా మనకీ దృశ్యములను చూపును. సహాయములు యున్న చోట వ్యతిరేకతలు కూడ యుండును. ప్రవక్తల పక్షములతో సదా ఇలాగే జరుగుచు వచ్చెను. కాని ఈ వ్యతిరేకతలు భయపెట్టక విశ్వాసమును దృఢపరచును, విశ్వాసమును పెంచుటకు కారణమగును. గత కొద్ది రోజుల క్రితం రబ్వాలో తహ్‌రీకె జదీద్ కార్యాలయములు, జియావుల్ ఇస్లాం ప్రెస్‌పై ప్రభుత్వ పోలీస్ ప్రత్యేక సంస్థ దాడి చేసి ఇద్దరు మురబ్బీలను, మరి కొందరు కార్యకర్తలను పట్టుకొని తీసుకెళ్లినారు. స్పందనగా కొందరు రబ్వా నుండి నాకు ఉత్తరములు వ్రాసినారు. వీరిలో స్త్రీలు కూడ యున్నారు. మేము ఈ విషయములతో భయపడేవారము కాదు. మన విశ్వాసములు గట్టిగా యున్నవి, సదా యుండును. ఈ సంఘటనను చూచినను మేము ప్రతి కష్టమును ఎదురింతుము, ప్రతి త్యాగమును సమర్పింతుము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ స్ఫూర్తియే విశ్వాసునిలో యుండవలెను. మీరు చేయక తప్పదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విషయములివే. అల్లాహ్ తఆలా వాగ్దానములు, అనేక సహాయక దృశ్యములను మనము చూచుచున్నాము. నిశ్చయముగా అంతిమ విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు లభించును. వ్యతిరేకతలు ఎదురగుచున్నవి, ఎదురగును. యదార్థమైన ఉగ్రవాదులైన ఈ మౌల్వీల నుండి అల్లాహ్ తఆలా దేశమును రక్షించుగాక! వీరు దేశములో పీడనమును సృష్టించినారు. ఏ ప్రాణి కూడ వీరితో సురక్షితముగా లేదు. త్యాగముల విషయము వరకు వచ్చినచో అహ్మదీయులు

వాటిని సమర్పించుచుందురు. అల్లాహ్ తఆలా ఈ త్యాగములకు త్వరగా ఫలములందించును. ఇన్‌షాఅల్లాహ్.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్‌జీరియాలో కూడ అహ్మదీయులపై ప్రభుత్వము తరపున చాలా హింస జరుగుచున్నది. అల్లాహ్ తఆలా వారిని కూడ రక్షించుగాక! వారికి కూడ స్థిరత్వము ప్రసాదించుగాక! శాంతివంతులు, చట్టమును పాటించువారైన అహ్మదీయుల వాస్తవికతను అర్థము చేసుకొనుటకు అక్కడి ప్రభుత్వమునకు బుద్ధి నొసంగుగాక! అహ్మదీయులు ప్రభుత్వమునకు విరుద్ధముగా కుట్రలు పన్నుచున్నారు లేదా పీడనము సృష్టించ దలచినారని ఆరోపించబడుతారు. యదార్థమేమనగా ప్రపంచములో ఎకడైనా అహ్మదీ దేశ చట్టమును ఉల్లఘించడు, ప్రభుత్వముతో జగడమాడడు. మేము శాంతి, అనురాగము, ఆప్యాయతను పంచేవారము. ఇందుకు త్యాగములు సమర్పించవలసి వచ్చినను సమర్పింతురు. ఇన్ షా అల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువుల తరపున ఎదురైన వ్యితిరేకతను ప్రస్తావించుచు హుజూర్ ఇట్లనిరి. నీవు తప్ప ఈ వంశ సంతానములు అంతమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చెప్పబడెను. వ్యతిరేకతలు ఎదురైనవి. అన్ని జరిగినవి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా భరోసా ఇచ్చుచు ఇట్లనెను. సంతానము నీతోటే కొనసాగును. ఇతరులందరు నామరూపాల్లేకుండా పోవుదురు. ఇలాగే జరిగినది. సంస్థలో చేరినవారు మాత్రమే ఇప్పుడి వంశములో మిగిలియున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడు వంశములో సుమారు 70 మంది పురుషులుండిరి. కానిప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శారీరక, ఆధ్యాత్మిక సంతానము తప్ప ఆ 70 మందిలో ఒక్కరికి కూడ సంతానము లేదు. తమతో సాధ్యమైనంత వరకు వారు హజ్రత్ గారి నామమును అంతమొందించుటకు ప్రయత్నించినారు. తమ వంతు పూర్తిగా కృషి చేసినారు. ఫలితమేమైనది. వారు స్వయముగా అంతమైనారు. వారి సంతానములు అంతమైనవి. ఇది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప సంకేతము.

పెద్దమ్మ బైఅత్ సంఘటనను ప్రస్తావించుచు వారిట్లు తెలిపిరి. కొన్ని భవిష్యవాణీలు, సంకేతములు బాహ్యములో చిన్నవిగా యుండును. కాని వాటి స్థితిని గమనించువారికి వాటిలో చాలా విషయములు తెలియును. వాటితో విశ్వాసము పెరుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక భవిష్యవాణి “తాయి ఆయి” అనగా పెద్దమ్మ వచ్చిరి. ఈ పెద్దమ్మ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు పెద్దమ్మ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పెద్దన్న భార్య. బైఅత్ తీసుకొనువారితో వారికి పెద్దమ్మ బంధుత్వమైనప్పుడు వారు బైఅత్ చేస్తారని ఈ పదముల భావముండెను. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో బైఅత్ చేయవలసి యున్నచో భావజ్ (వదిన) వచ్చిరనే పదములుండవలెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి హయాంలో బైఅత్ చేయవలసియున్నచో మసీహ్ మౌవూద్ వంశములోని ఒక మహిళ వచ్చిరని యుండవలెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ కుమారుడు వారి ఖలీఫాగా యున్నప్పుడు వారి హస్తమున బైఅత్ చుయుదురని పెద్దమ్మ వచ్చినదను పదము సూచించుచున్నది. ఎందుకనగా వారి సంతానములో ఎవరు ఖలీఫా కానప్పుడు పెద్దమ్మ అనే పదము వృధా అగును. వారిట్లనిరి. వాస్తవానికి ఈ దైవవాణిలో మూడు భవిష్యవాణీలు గలవు. ఒకటి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంతానములో ఒకరు ఖలీఫా అగుదురు. రెండవది. అప్పుడు పెద్దమ్మ జమాఅత్‌లో చేరుదురు. మూడవది. పెద్దమ్మ గారి వయసు గురించి భవిష్యవాణి యుండెను. అదెట్లనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వయసు అప్పుడు 70 సం॥లుండెను. పెద్దమ్మ బ్రతికి యుందురు, తమ సంతానములో ఖలీఫా అగు వ్యక్తి బైఅత్‌లో చేరుదురని వయసులో తమ కంటే పెద్దగున్న మహిళ గురించి భవిష్యవాణి చేసిరి. ఇంత సుదీర్ఘ వయసు లభించుట చాలా పెద్ద విషయము. ఒక వృద్ధుని గురించి చెప్పడం అటుంచితే ఫలానా సమయము వరకు జీవించునని ఒక నవయువకుని గురించి కూడ ఎవరు చెప్పలేరు. బహుశ ఈ పెద్దమ్మ క్రీ.శ. 1927లో మృతి చెందినారు. ఇదొక పెద్ద సంకేతము. వారు బైఅత్ చేయుట, నా కాలములో చేయుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ కుమారులలో నుండి ఖలీఫా అగుట వంటి అనేక భవిష్యవాణీలు గలవు. కేవలం రెండు పదములలోనే తెలుపబడెను. మరల వారిట్లనిరి. పెద్దమ్మ అహ్మదీ అయిన తరువాత వారు వసియ్యత్ కూడ చేసినందున బహిష్తి మఖ్బరహ్‌లో కూడ సమాధి అయినారు.

హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఢిల్లీ పర్యటన సంఘటనను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఒక చోట ఇట్లనిరి. నేను చాలా చిన్నగున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఢిల్లీ వెళ్లిరి. వారిక్కడి దైవ

మిత్రుల సమాధులను సందర్శించి, చాలా సమయము వరకు దుఆలు చేసి, ఈ సజ్జనుల ఆత్మలు ఉత్సాహము పొందాలని, ఈ కాలములో వీరి సంతానములు సన్మార్గము పొందాలని అల్లాహ్ తఆలా పంపిన కాంతిని గుర్తు పట్టాలని దుఆ చేస్తాను. అనంతరం ఇట్లనిరి. నిశ్చయముగా ఒక రోజు వచ్చును. అప్పుడు అల్లాహ్ తఆలా ఈ ప్రజల హృదయమును తెరుచును. వారు సత్యమును స్వీకరింతురు. అప్పుడు నేను చిన్నగనే యుంటిని, కాని ఇప్పటి వరకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ వాఖ్యపు ప్రభావము నా హృదయములో మిగిలియున్నది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వివేకముతో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సందేశమును అందించుట నేడు ఢిల్లీ జమాఅత్ కర్తవ్యము. ఇప్పుడు ప్రదర్శనల శిబిరముల ద్వారా ప్రచారములో చాలా వేగము వచ్చినది. మాషా అల్లాహ్. కాని ముస్లిముల తరపున వ్యతిరేకత కూడ ఎదురగుచున్నది. కనుక వారికి కూడ ఈ సందేశము అందించవలసిన అవసరమున్నది. వీటన్నిటి కంటే ముఖ్యమైన విషయము దుఆ. ఇటు వైపు చాలా శ్రద్ధ చూపలవలసిన అవసరమున్నది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సత్య స్వప్నములో ఇట్లు చూచిరి. ఒక కాలువ చాలా పొడుగ్గా త్రవ్వబడి యున్నది. దాని మీద గొర్రెలు పడుకోబెట్టబడినవి. ప్రతి గొర్రె తల వద్ద ఒక ఒక కసాయి కత్తి పట్టుకొని ఆకాశము వైపు చూచుచు ఒక ఆదేశము కొరకు నిరీక్షించుచుండెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అప్పుడు నేనక్కడ నడుచుచున్నాను. వారి సమీపమునకు వెళ్లి قل ما یعبؤا بکم ربی لولا دعاؤکم అని అన్నాను. వారు వెంటనే కత్తితో కోసిరి. ఆ గొర్రెలు విలవిల్లాడగా కసాయిలు ఇట్లనిరి. మీ స్థాయి ఎంత. మలినము తినే గొర్రెలే కదా? హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఆ రోజులలో 70 వేల మంది హైజతో మరణించిరి. ఎవరైనా శ్రద్ధ వహించనిచో అల్లాహ్ అతన్ని లెక్క చేయడు. దైవ కార్యములు ఆగవు. అవి జరిగి తీరును. హ్రజత్ మసీహ్ నాసిరి అనంతరం మూడు వందల సంవత్సరముల తరువాత క్రైస్తవం ప్రగతి చెందెను. కాని మన పరిస్థితులను చూచినచో హ్రజత్ మసీహ్ నాసిరి కంటే చాలా ముందే అహ్మదియ్యత్ ప్రగతి చెందునని తెలుస్తున్నది. ఇన్ షా అల్లాహ్. పాకిస్థానీ మౌల్వీ లేదా ఏ ధార్మిక నాయకుడు లేదా ప్రాపంచిక శక్తులకు అల్లాహ్ తఆలా వద్ద ఎలాంటి స్థాయి లేదు. వారు గొర్రెల వలె యున్నారు. వీరెన్నడు అహ్మదియ్యత్ ప్రగతిని ఇడ్డుకోలేరు. కాని ఇందుకు మన ముల్లిఘీన్లు ప్రచారము చేసి అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేయాలని మనము వారిపైన మాత్రమే ఆధారపడియుండలేము. ఈ ప్రగతిలో భాగము కాదలచినచో, మనము కావలెను మన దుఆల వైపు శ్రద్ధ వహించవలెను. తమ ఆధ్యాత్మికతను పెంచుకోవలెను, దైవ సంబంధమును పెంచుకోవలెను. ఈ విషయములే అహ్మదియ్యత్ ఎదుర్కొంటున్న వ్యతిరేకతను ముగించును. అహ్మదియ్యత్ ప్రగతిలో కూడ మనలను భాగస్వాములుగా చేయును. అల్లాహ్ ఆలా మనకు ఈ స్థాయి ప్రసాదించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తరువాత నేను గౌ॥ సోఫ్నీ జఫర్ అహ్మద్ ముబల్లిఘ్ ఇండోనేషియా గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. 8 నవంబర్‌న గుండె పోటుతో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. హుజూరె అన్వర్ వారి వివరములు, సద్గుణములను ప్రస్తావించిరి.

☆☆☆

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................